రెండో రోజు 267 మంది హాజరు

పెద్దపల్లి కమాన్, జూలై 19 : జిల్లాలో నిర్వహిస్తున్న డీఎస్సీ-2024 పరీక్షకు రెండో రోజు 267 మంది అభ్యర్థులు హాజరైనట్లు డీఈవో డీ మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాల్లో 275 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 267 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. మంథని జేఎన్టీయూలో 99 మంది, పెద్దపల్లి మథర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో 81 మంది, పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో 87 మంది అభ్యర్థులు పరీక్ష రాసినట్లు వివరించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యాశాఖ పరంగా ఒక అబ్జర్వర్, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.

పిల్లలపై ఒత్తిడి పెంచొద్దు

రామగిరి, జూలై 19: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలపై ఒత్తిడి పెంచవద్దని డీఈవో డీ మాధవి సూచించారు. కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. బోధన అభ్యాసన పరికరాలు, దృశ్య పరికరాలు ద్వారా సులువుగా గ్రహించి అర్థం చేసుకుంటారన్నారు. పదోతరగతి గణిత ఉపాధ్యాయుడు సత్యనారాయణ సమక్షంలో గణితంలో విద్యార్థులు నేర్చుకున్న విద్యను పరీక్షించి అభినందించారు. హెచ్ఎం శోభన్ రావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్ ఉన్నారు.

పరామర్శ

జూలపల్లి, జూలై 19 : జూలపల్లికి చెందిన ఒల్లాజి రాజమ్మ, చీకట్ల భూదమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, బీఆర్ఎస్ నాయకులు కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబానికి 'నేనున్నా' ఫౌండేషన్ తరపున 50 కిలోల బియ్యం చొప్పున అందజేసి ఉదారతను చాటుకున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Sri MOHAMMAD ARMAN SAIL, S/o. MOHD. MUSTAFA, Age 22, Occ: Business, R.C.C. roofed G+1 Building Bearing No. H.No. 2-6-90/1/3/C (PTIN No. 1172019147) Admeasuring 154.00 Sq.yards, eq to 128.76 Sq.Metres, out of which the plinth Area of RCC roofed @ G Floor plinth area is 652.50 Sq.feets, and RCC roofed @ I Floor plinth area is 652.50 Sq.feets, situated at Nallapochammawada (Eidgah Colony) Locality of PEDDAPALLI TOWN of Peddapalli Municipality Code No. 2016012 of Peddapalli Mandal, Dist Peddapalli, within Registration district Karimnagar, sub-disrict Peddapalli, Bounded by లో కల ఈ హద్దులు.
NORTH: 21 wide Road
SOUTH: 21 wide Road
EAST: Open place of Others
WEST: H.No. 2-6-90/4 of Akhila Begum
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్షయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED
OLD AGE HOME
★ఒంటిగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

ఆయిల్‌పామ్ సాగు విస్తరణపై దృష్టిపెట్టాలి

- ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- పెద్దరాత్‌పల్లిలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన
- ఓదెలలో అభివృద్ధి పనులు ప్రారంభం
- హాజరైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్


మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పెద్దపల్లి/ఓదెల/కాల్వ శ్రీరాంపూర్, జూలై19: పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణపై అధికారులు దృష్టిపెట్టాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సూచించారు. ప్రస్తుతం 2500 ఎకరాల్లో సాగవుతున్న పంటను 10 వేల ఎకరాల్లో వేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. శుక్రవారం ఆయన ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్‌బాబు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఓదెల మండలం కొలనూర్‌లో రూ.1.56 కోట్లతో నిర్మించిన పీహెచ్‌సీ బిల్డింగ్, పెద్దపల్లి- ఓదెల డబుల్ రోడ్డును ప్రారంభించారు. కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాత్‌పల్లిలో 24 ఎకరాల్లో రూ. 170 కోట్లతో నిర్మించనున్న ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. అనంతరం తుమ్మల మాట్లాడారు. ఆయిల్‌పామ్ చేసిన రైతులకు ఎకరాకు నాలుగేండ్లకు రూ. 51 వేల చొప్పున ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ పంటకు అటవీ మృగాల బెడద ఉండదని, కరువు, తుఫాన్ల వల్ల ఇబ్బంది ఉండదని చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో ప్రత్యక్షంగా 120 మందికి, 500 మందికి పరోక్షంగా ఉపాధి కలుగుతుందని తెలిపారు. అలాగే వరి పంట ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై దృష్టిపెడుతున్నామని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పెద్దపల్లిలో బస్సు డిపో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆర్టీసీ బలోపేతమవుతుందని చెప్పారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణారావు, కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం సీపీ ఎం శ్రీనివాస్, అదనపు కలెక్టర్లు జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్, జే అరుణ శ్రీ, పెద్దపల్లి ఆర్డీవో బీ గంగయ్య, ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ సీఈవో కేశవ్ కళ్యాణ్ కర్, జిల్లా అధికారులు దోమ ఆదిరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రంగారావు, రంగా రెడ్డి, ప్రమోద్‌కుమార్, ఓదెల కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, బైరి రవి గౌడ్, పర్శ రమేశ్, దొడ్డె శంకర్, ఢిల్లీ శంకర్, కుంచం మల్లయ్య, మాటూరి వెంకటస్వామి మాజీ జడ్పీటీసీలు వంగళ తిరుపతిరెడ్డి, లంక సదయ్య, నేతలు చేతి ధర్మయ్య, మనోహర్‌రావు ఉన్నారు.

మూడు రోజులుగా వీడని ముసురు

- డివిజన్‌లో 368.8 మిల్లీ మీటర్లు వర్షపాతం
- అత్యధికంగా మంథనిలో 123.2మిల్లీ మీట్లరు
- అత్యల్పంగా ముత్తారంలో 72.6మిల్లీ మీట్లర్లు

విలోచవరంలో రోడ్యాం మీదుగా ప్రవహిస్తున్న వరద

మంథని, జూలై 19: డివిజన్‌లో పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లోని మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం ప్రారంభమైన వర్షం శుక్రవారం రాత్రి వరకు కురుస్తూనే ఉంది. చలి తీవ్రతకు వృద్ధులు, చిన్న పిల్లలు ఇండ్లకే పరిమితమయ్యారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలతో ఆయా మండలాల్లోని చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరుతుండంతో కొన్ని చోట్ల వరి నాట్లు దెబ్బతిన్నాయి. మంథని పట్టణంలోని బొక్కలవాగు వరదతో మత్తడి దుంకుతున్నది. గురువారం ఉదయం 8:30 నుంచి శుక్రవారం ఉదయం 8:30గంటల వరకు మంథని డివిజన్‌లో 368.8మి.మీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మంథనిలో 123.2 మి.మీ, అత్యల్పంగా ముత్తారంలో 72.6 మి.మీ వర్షపాతం నమోదైంది. కమాన్‌పూర్‌లో 96.2మి.మీ, రామగిరిలో 76.8 మి.మీ వర్షాపాతం నమోదైంది.

మంథని రూరల్, జూలై 19: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండుకుండలను తలపిస్తునాయి. పొలాల్లోకి వర్షపు నీరు అధికంగా చేరి వరి పంటలు దెబ్బతిన్నాయి. విలోచవరం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వెంట ఉన్న రోడ్యాంపై నుంచి వరద ప్రవహిస్తుండడంతో విలోచవరంతో పాటు ఉప్పట్ల, పోతారం గ్రామాల ప్రజలు మంథనికి వచ్చే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సూరయ్యపల్లి గ్రామం నుంచి కొత్త రచ్చపల్లి గ్రామానికి వెళ్లే రహదారిపై వరద నీరు భారీగా ప్రవహించడంతో పాటు మంథని నుంచి ధర్మారం, బిట్టుపల్లి, ముత్తారం మండలం సీతంపల్లి, ఖమ్మంపల్లితో పాటు పలు గ్రామాలకు వెళ్లే వారు ఎక్లాస్‌పూర్ మీదుగా వెళ్లారు. అదే విధంగా పలు గ్రామాల్లో సైతం రోడ్లపైకి వరద నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కున్నారు.

ఓదెలలో భారీ వర్షం..

ఓదెల, జూలై 19: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రాత్రి నుంచి భారీగా వర్షం కురిసింది. తిరిగి శుక్రవారం మధ్యాహ్నం భారీగా వర్షం పడింది. దీంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతున్నది. ప్రస్తుతం వరి నాట్లు ఊపందుకోగా గత పదిహేను రోజుగా ఆశించిన వర్షాలు పడకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు గోపరపల్లిలోని కోరుకుంట చెరువు నిండి మత్తడు దూకుతుంది. కొన్ని చెరువుల్లోకి వరద నీరు వచ్చి చేరుతుంది.

పంట పొలాల్లోకి ఓసీపీ మట్టి

పొలాల్లోకి కొట్టుకొచ్చిన ఓసీపీ మట్టి

మంథని రూరల్, జూలై 19: ఎన్నో ఆశలతో సాగు సాగు మొదలు పెట్టిన రైతులకు ఆదిలోనే నష్టాలను ఎదురవుతున్నాయి. మంథని మండలం కన్నాలలో పంట పొలాల్లోకి ఓసీపీ-2 ఓబీ కుప్పలపై ఉన్న మట్టి వరదతో పాటు వచ్చి పంట పొలాల్లోకి చేరింది. దీంతో వరి నాట్లు వేసుకున్న పలువురి పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతులు గుడిసె రాజయ్య, రాజ్‌కుమార్, అశోక్, సంపత్, వీరయ్య, మల్లారెడ్డిలతో పాటు మరో 15 మంది రైతులు శుక్రవారం తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఓసీపీ-2 యాజమాన్యం తక్షణమే స్పందించి ఎకరాకు 40వేలు పరిహారం చెల్లించాలని కోరారు. లేని పక్షంలో సింగరేణికి సంబంధించిన లారీలను ఎట్టి పరిస్థితుల్లో గ్రామాల్లో తిరగనివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఐదు రోజులు అప్రమత్తంగా ఉండండి

- రామగుండం బల్దియాలో హెల్ప్ లైన్ నంబర్ 9603666444 ఏర్పాటు

కోల్‌సిటీ, జూలై 19: మరో ఐదు రోజుల పాటు అతి భారీ వర్షాలు ఉన్నందున రామగుండం నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు చర్యగా బల్దియాలో హెల్ప్ లైన్ నం.9603666444 ఏర్పాటు చేసినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ప్రధానంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. మిగిలిపోయిన ఆహార పదార్థాలు బయట పడవేయకుండా ఇంటి ముందుకు వచ్చే పారిశుధ్య వాహనానికి అందించాలన్నారు. ఇంటి ఆవరణతో పాటు పరిసరాల్లో నీళ్లు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కూలర్లు, టైర్లు, కొబ్బరి చిప్పల్లో నిలువ నీరు ఉన్న నీటిని వెంటనే తొలగించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కాలువల్లో పూడిక తొలగించి మురికి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డివిజన్లలో బ్లీచింగ్, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయిస్తున్నట్లు తెలిపారు. మురుగునీటి గుంతలు, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేస్తున్నట్లు తెలిపారు. భూగర్భ మురుగునీటి కుండీలు శిథిలమైన చోట మరమ్మతు చేయించి కొత్త మూతలు అమరుస్తున్నట్లు తెలిపారు. మూతలు లేని మురుగునీటి కుండీలను గమనిస్తే నగర పాలక సంస్థ కార్యాలయంలో హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

పరామర్శ

ఓదెల, జూలై 19: ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, కరీంనగర్ రూరల్ ఎంపీడీవో సంజీవరావుల తండ్రి ట్రాన్స్‌కో రిటైర్డ్ ఉద్యోగి సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడి శుక్రవారం పరామర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, మాజీ జడ్పీటీసీ గంట రాములు, టీఆర్ఎస్ నాయకులు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, కనికిరెడ్డి సతీశ్, రమేశ్, కుమారస్వామి, మొగిలి, నరేశ్, పోశెట్టి, మహేందర్, సదానందం, ఐలయ్య, శ్యామ్, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | గాంధీ చౌక్ శాఖ - 20144 మంథని, పెద్దపల్లి జిల్లా-505184

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద)

దిగువ తెలిపిన రుణగ్రహీతలు: **శ్రీ మహమ్మద్ ఓలి పాష తండ్రి మసూద్**, ఇం.నెం.5-58, దేవరాంపల్లి, కటారం, మంథని-505503 వారు బ్యాంక్ నుండి పొందిన రుణ సదుపాయం యొక్క ప్రిన్సిపల్ మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు రుణాలు నిరర్థక ఆస్తులు (NPA)గా వర్గీకరించబడినవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. చివరిగా వారిచే తెలుపబడిన చిరునామాలకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని, సెక్షన్ 13(2) క్రింద నోటీసులు జారీ చేయబడినవి కానీ, అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన, వారికి బహిరంగ ప్రకటన ద్వారా ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణ గ్రహీత పేరు/నోటీస్ తేది/ఎన్‌పిఎ తేది	ఎన్‌ఫోర్స్ చేయదగిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు/చిరునామా	బకాయి మొత్తం
1	**శ్రీ మహమ్మద్ ఓలి పాష తండ్రి మసూద్**, ఇం.నెం.5-58, దేవరాంపల్లి, కటారం, మంథని-505503 **NPA తేది:30-05-2024** **డిమాండ్ నోటీస్ తేది:** 03-06-2024 **అకౌంట్ నెం.** 39494468400 H/L, 39540883661 సురక్ష	22-04-2017 తేదీనాటి రిజిస్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.1050/2017 ప్రకారం, **శ్రీ మహమ్మద్ ఓలి పాష తండ్రి మసూద్** పేరున కలిగి ఉండి, కటారం జిపి మరియు రెవెన్యూ గ్రామం, రెవెన్యూ మండలం మరియు మండల పరిషత్ కటారం, రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ సబ్‌జిల్లా ములుగు వద్ద గల, సర్వే నెం.47/Aలో 242 చ.గజాలు లేదా 202 చ.మీటర్లు విస్తీర్ణం ఖాళీ భూమి యావత్తు. **సరిహద్దులు:** **ఉత్తరం:** కొండపర్తి సుధాకర్ ఇల్లు **దక్షిణం:** విక్రయదారు ఖాళీ ప్రదేశం **తూర్పు:** 6 అ.దారి ఖాళీ ప్రదేశం **పడమర:** విక్రయదారు ఖాళీ ప్రదేశం	**03-06-2024** నాటికి **రూ.32,17,688/- (ముప్పై రెండు లక్షల పదిహేడు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** + దానిపై వడ్డీ, చార్జీలు మరియు అనుషంగిక ఖర్చులు

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సర్వీసు కొరకు చర్యలు తీసుకోబడుచున్నవి. పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు/ లేదా వారి హామీదారు (లు) ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా ఇందుమూలముగా కోరబడుచున్నారు. లేనియెడల ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల కాలపరిమితి ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద తదుపరి చర్యలు చేపట్టబడును.
తేది: 03-06-2024,
ప్రదేశం: మంథని
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భెల్‌ను సందర్శించిన ట్రినిటీ విద్యార్థులు

భెల్‌లో ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

పెద్దపల్లి కమాన్, జూలై 19 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ ఫైనలియర్, ఫస్టియర్ విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా హైదరాబాద్‌లోని భెల్(భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ కంపెనీ)ను సందర్శించినట్లు అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెవీ ఎలక్ట్రికల్, వాటి ఉత్పత్తి ప్రక్రియలు, ఉత్పత్తి విధానం, లే అవుట్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఆర్గనైజేషన్ స్ట్రక్చర్, ఎంప్లాయిబులిటీ స్కిల్స్ గురించి వివరించారు. కళాశాల వ్యవస్థాపకుడు దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి కార్యాచరణలో విద్యార్థులకు నైపుణ్యత పెంపొందించే విధంగా ఇండస్ట్రియల్ విజిట్స్, ఫీల్డ్ ట్రిప్స్, సెమినార్స్, వర్క్ షాప్స్ నిర్వహిస్తున్నట్లు అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేషన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ కౌసల్య, రాంమోహన్, శ్రీలత, రమేశ్, సాయి శ్రావణి, సన తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

సుల్తానాబాద్ రూరల్,జూలై 19: సీజన ల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గర్రెపల్లి పీహెచ్‌సీ డాక్టర్ అను దీప్ సూచించారు. కాట్నపల్లిలో వైద్యుడు అనుదీప్, కార్యదర్శి శంకర్, సిబ్బందితో కలిసి శుక్రవారం పర్యటించారు. డెంగీ, మలేరియా వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పా టు చేశారు. 86 మందికి పరీక్షలు చేసి మం దులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకట రెడ్డి, ఏఎన్ఎంలు కవిత, భారతి, అంగన్‌వాడీ కార్యకర్తలు కనక లక్ష్మి, స్వప్న, ఆశ కార్యకర్తలు విజయ లక్ష్మి, లావణ్య, కారోబార్ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

కోల్‌సిటీ, జూలై 19: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 33వ డివిజన్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సహకారంతో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ శిబిరాన్ని ప్రారంభించారు. లక్ష్మీపురం పీహెచ్‌సీ డాక్టర్ సరళ పరీక్షలు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందికి కృతకజ్ఞతలు తెలిపారు.

గోరింటాకు ఉత్సవాలు

కమాన్‌పూర్, జూలై 19 : మండలకేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఆవరణలో శుక్రవారం గోరింటాకు ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని, చిన్నారులకు గోరింటాకును చేతులపై వివిధ విభిన్నమైన ఆకృతుల్లో తీర్చిదిద్దారు. ఇందులో సుమారు 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆషాడ మాసంలో గోరింటాకు పండుగ ప్రతి సంవత్సరం పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ రాజమణి, గౌతమి, పద్మ, సన, జేబా, గౌసియా, రజిత తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ అరకొరే..

- సహకార సంఘంలో రూ.లక్ష లోపు రుణాలు
- మాఫీ కాకపోడంతో ఆందోళ నలో రైతులు
- విండో కార్యాలయాలకు అన్నదాతలు

పత్తిపాక సింగిల్ విండో కార్యాలయం

ధర్మారం,జూలై19: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ ఆర్భాటానికే పరిమితమైంది. కానీ క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలు కాలేదు. ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాల్లో తీసుకున్న పంట రుణాలు రైతులందరికీ మాఫీ కాక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో రైతులు రుణమాఫీ జాబితాలో తమ పేర్లు వచ్చాయో లేదో తెలుసుకోవడానికి విండో కార్యాలయాలకు వెళ్తున్నారు.

మండలంలో నంది మేడారం,పత్తిపాకలో సహకార సంఘాలు ఉన్నాయి. నంది మేడారం విండో పరిధిలో సుమారు 23 పంచాయతీలు ఉన్నాయి. పత్తిపాక సింగిల్ విండో పరిధిలో ఏడు పంచాయతీలు ఉన్నాయి. నంది మేడారం సింగిల్ విండోలో లక్ష లోపు రుణాలు 495 మంది రైతులు రూ.2,61,07,321 రుణాలు తీసుకున్నారు. వారిలో 238 మంది రైతులకు సంబంధించి రూ.1,29,08,137 రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయి. మరో 257 మంది రైతులకు సంబంధించి రూ.1,31,99,184 రుణాలు మాఫీ కాలేదు. పత్తిపాక విండోలో లక్షలోపు రుణాలు 417 మంది రైతులు రూ. 2,54,38,713 రుణాలు తీసుకు న్నారు. ఇందులో కేవలం 162మంది రైతులకు రూ.71,65,715 రుణాలు మాఫీ అయ్యాయి. ఇంకా 255 మంది రైతులకు రూ.1,82,72,998 రుణాలు మాఫీ కావాల్సి ఉంది. ఈ రెండు సహకార సంఘాల్లో మొత్తం 912 మంది రైతులకు గాను కేవలం 400 మంది రైతులకు సంంధించిన రూ. లక్షలోపు రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయి. ఇంకా 456 మంది రైతుల రుణాలు మాఫీ కావాల్సి ఉంది. శుక్రవారం పత్తిపాక విండో కార్యాల యానికి 15 మంది రైతులు, నంది మేడారం సింగిల్ విండో కార్యాలయానికి 12 మంది రైతులు వచ్చి రుణ మాఫీ గురించి ఆరా తీశారు. జాబితాలో పేర్లు లేక పోవడంతో నిరాశతో వెను తిరిగారు.

50 మంది రక్తదాన శిబిరం

దాసరి ఉషకు పుష్పగుచ్ఛాలు ఇస్తున్న నాయకులు

పెద్దపల్లి కమాన్, జూలై 19 : బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు దాసరి ఉష జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఉష జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అంద జేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినం నోత్సవాన్ని పురస్కరించుకుని ఔట్ స్టాండింగ్ బ్లడ్ డోనర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సుమారు 50 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. వారితో పాటు దాసరి ఉష కూడా రక్తదానం చేశారు. ఇక్కడ కౌన్సిలర్లు భిక్షపతి, కార్తీక్, రేవెల్లి స్వామి, మాజీ ఎంపీటీసీ గుర్రం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రూ. 2 లక్షలు మాఫీ చేయాలి

ముత్తారం, జూలై 19: ఎన్నికల ముందు రైతులకు రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ విడుతల వారీగా మాఫీ చేస్తామని చెప్పడం సరికాదని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపేద్ది కిషన్ రెడ్డి అన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పడం హర్షించదగ్గ విషయమేనని, అన్నదాతలకు పెట్టుబడి సహాయం కింద ఇస్తానన్న రైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వక పోవడం ఏమిటని ప్రశ్నించారు. రైతు భరోసా డబ్బులను లక్షలోపు ఉన్న రైతులకు ఋణమాఫీ